యాప్‌ల నుంచి మినహాయింపు ఇవ్వాలి

శ్రీకాకుళం : ఉపాధ్యాయులకు యాప్‌ల నుంచి విముక్తి కలిగించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టియు) జిల్లా అధ్యక్షులు గొండు మధుసూదనరావు ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు దూరం చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులు, జనాభా లెక్కల నుంచి మాత్రమే కాకుండా యాప్‌ల్లో ఫొటోలు అప్‌లోడ్ చేయిస్తున్న ప్రభుత్వం, వాటి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల ఫొటో అప్‌లోడ్ అంశాలు బోధనేతర పనుల కిందకే వస్తాయని తెలిపారు. యాప్‌ల్లో అప్‌లోడ్ చేయడానికి ఉన్నత పాఠశాలల్లో ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాలల్లోనూ బోధనేతర పనులకు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని డిమాండ్ చేశారు. సచివాలయ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు బోధనేతర పనులు అప్పగించాలని కోరారు.

లక్ష్యం చేరుకునేనా..?

- జిల్లాలో 65,518 ఇళ్లు గ్రౌండింగ్
- ఇప్పటివరకు 14,013 ఇళ్లు పూర్తి
- 4,778 గృహాలకు తాగునీటి సరఫరా
- 4,927 ఇళ్లకు మాత్రమే విద్యుత్ కనెక్షన్లు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీల్లో మౌలిక వసతులే ప్రధాన సమస్యగా మారాయి. జిల్లాకు కేటాయించిన మేరకు గ్రౌండింగ్ కాలేదు. గ్రౌండింగ్ అయిన ఇళ్లు కనీసం పునాదుల స్థాయి కూడా దాటలేదు. పూర్తయిన ఇళ్లకు మౌలిక వసతులు కల్పించడంలోనూ వెనుకబాటుతనం కనిపిస్తోంది. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే అసలు సమస్యగా మారింది. కనీసం మూడో వంతు ఇళ్లకూ తాగునీరు, విద్యుత్ సరఫరా అందించలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో 20 శాతం లోపు మాత్రమే పూర్తయిన లేఅవుట్లు 25 వరకు ఉన్నాయి. ఇప్పటికీ ప్రారంభం కాని ఇళ్లు వేల సంఖ్యలో ఉన్నాయి. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని జూన్‌లోగా పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితి చూస్తే లక్ష్యం సకాలంలో నెరవేరుతుందా అన్న సందేహాలు కలుగుతున్నాయి.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు (ఎన్‌పిఐ) పథకంలో భాగంగా 77,604 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 66,518 ఇళ్లు ఆన్‌లైన్‌లో నమోదయ్యాయి. ఇందులో 65,836 ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయి. వీటిలో బిబిఎల్ (బిలో బేస్‌మెంట్ లెవల్) దశలో 28,128 ఇళ్లు, పునాది దశలో 10,200, పైకప్పు దశలో 5070 ఇళ్లు ఉన్నాయి. శ్లాబ్ పూర్తయినవి 8,425 ఇళ్లు ఉన్నాయి. ఇప్పటివరకు 14,013 ఇళ్ల పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగాయి. నేటికీ 11,713 ఇళ్లు ప్రారంభం కాలేదు. పునాదుల దశలోనే అధిక శాతం మంది లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో అర్థాంతరంగా కొందరు ఆపేస్తున్నారు. కాలనీల్లో నీటి వసతి, రోడ్డు, విద్యుత్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు లేక ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రావడం లేదు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోతే పట్టాలను రద్దు చేస్తామంటూ అధికారులు చెప్పుడండంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

తాగునీటి పరిస్థితి ఇలా...

జిల్లాలో 14,013 ఇళ్లు పూర్తి కాగా, వాటిలో ఇప్పటివరకు 4,778 గృహాలకు మాత్రమే మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే ఆమదాలవలస నియోజకవర్గంలో 2,263 ఇళ్లు పూర్తి కాగా, 1402 ఇళ్ల కనెక్షన్లు ఏర్పాటు చేశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో 2,821 ఇళ్ల నిర్మాణం కాగా 1076 ఇళ్లకు పైప్‌లైన్లు వేశారు. నరసన్నపేటలో 2,085 గృహాల నిర్మాణం పూర్తి చేసుకోగా, 560 ఇళ్లకే కనెక్షన్లు ఇవ్వగలిగారు. శ్రీకాకుళంలో 1543 ఇళ్లు పూర్తి కాగా, 518 ఇళ్లకు మాత్రమే తాగునీటిని అందించగలిగారు. టెక్కలిలో 2088 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోగా, 335 గృహాలకు పైప్‌లైన్లు వేసి కనెక్షన్లు ఇచ్చారు. పలాసలో 1866 ఇళ్లకు గాను 365 గృహాలకు కనెక్షన్లు మంజూరు చేశారు. ఇచ్ఛాపురంలో 1347 గృహాలు పూర్తి కాగా, ఇప్పటివరకు 522 ఇళ్లకు తాగు నీరందించేందుకు ఏర్పాట్లు చేశారు.

విద్యుద్దీకరణ పనులదీ అదే పరిస్థితి

జగనన్న కాలనీల్లో విద్యుద్దీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 14,013 ఇళ్లు పూర్తి కాగా, 4,927 గృహాలకు మాత్రమే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వగలిగారు. ఆమదాలవలస నియోజకవర్గంలో 1408, ఎచ్చెర్ల నియోజకవర్గంలో 1065, నరసన్నపేట నియోజకవర్గంలో 676, శ్రీకాకుళంలో 517 ఇళ్లకు విద్యుత్ సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. టెక్కలి నియోజకవర్గంలో 348, పలాసలో 372, ఇచ్ఛాపురంలో 541 గృహాలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు.

25 లేఅవుట్లలో 20 లోపే శాతమే నిర్మాణాలు

జిల్లాలో ఇప్పటివరకు గ్రౌండింగ్ అయిన ఇళ్లలో 21 శాతమే పూర్తయ్యాయి. కొన్ని లేఅవుట్లలో 20 శాతం కూడా దాటలేదు. ఎచ్చెర్ల మండలం అల్లినగరం సచివాలయం పరిధిలో అత్యల్పంగా నాలుగు శాతమే ఇళ్లు పూర్తయ్యాయి. ఇక్కడ 95 ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు నాలుగు చోట్ల మాత్రమే పునాదులు పడ్డాయి. శ్రీకాకుళం అర్బన్‌కు సంబంధించి మహాలక్ష్మినగర్ సచివాలయం పరిధిలో 284 ఇళ్లు కేటాయించగా, ఇప్పటివరకు పునాదుల స్థాయి దాటినవి 22 ఇళ్లు ఉన్నాయి. శ్రీకాకుళం అర్బన్ ప్రాంతంలోని బావాజీపేట, రణస్థలం మండలం జె.ఆర్ పురం సచివాలయాలకు నిర్దేశించిన లక్ష్యంలో చెరో ఎనిమిది శాతం మాత్రమే చేరుకున్నాయి. మహాలక్ష్మినగర్, వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు ఒక్క ఇల్లూ పూర్తి కాలేదు. ఎచ్చెర్ల మండలం అల్లివలస, పలాస మండలం గుణుపల్లి, శ్రీకాకుళం అర్బన్ ప్రాంతంలోని బాకర్‌సాహెబ్‌పేట సచివాలయాల్లో ఒక్కొక్కటి చొప్పున ఇళ్లు పూర్తయ్యాయి.

జూన్‌లోగా పూర్తి చేయాలన్నదే లక్ష్యం

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాం. అన్ని స్థాయిల్లోనూ మానిటరింగ్ చేస్తున్నాం. కాలనీల్లో మౌలిక సదుపాయాలకు సంబంధిత శాఖలు చూస్తున్నాయి. తొలుత డిసెంబర్ 21న చేపట్టనున్న సామూహిక గృహ ప్రవేశాల నాటికి పూర్తి చేయాల్సిన ఇళ్ల నిర్మాణాలపై దృష్టిసారించాం. అదే సమయంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని జూన్ లోగా పూర్తి చేయాలనుకుంటున్నాం.

- ఎన్.గణపతి,
పీడీ, గృహనిర్మాణ శాఖ

మళ్లీ పాత పద్ధతే

- నేటి నుంచి ఎఫ్‌ఎ-2 పరీక్షలు
- వాట్సాప్‌లో హెచ్‌ఎంలకు ప్రశ్నాపత్రాలు
- గందరగోళంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రజాశక్తి - టెక్కలి

విద్యార్థులకు కీలకమైన పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ తీసుకుంటున్న నిర్ణయాలు ఉపాధ్యాయులు, విద్యార్థులను గందరగోళంలోకి నెడుతున్నాయి. పరీక్షల విధానంలో తీసుకొచ్చిన నూతన మార్పులతో మొదటి ఎఫ్ఎ పరీక్షలు నిర్వహించగా, శుక్రవారం నుంచి నిర్వహించనున్న ఎఫ్ఎ-2 పరీక్షలు మళ్లీ పాత పద్ధతిలోనే నిర్వహించనున్నారు. ఎఫ్ఎ-1లో అనుసరించిన ఓఎంఆర్ విధానానికి స్వస్తి పలికారు. జిల్లా కామన్ పరీక్షల విభాగం ఆధ్వర్యాన ప్రశ్నాపత్రాలను ముద్రించి పాఠశాలలకు సరఫరా చేయాలి. అటువంటి ప్రక్రియ ఏమీ చేపట్టకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్షకు గంట ముందు వాట్సాప్‌లో ప్రశ్నాపత్రం పంపనున్నారు. దాని ప్రకారం ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రశ్నాపత్రం చెప్పి సమాధానాలు రాయించాలి. ఇదంతా జవాబు పత్రాలు రాసేందుకు కేటాయించిన ముప్పావు గంట సమయంలోనే జరిగిపోవాలి. ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోజుకు ఒక పూట రెండు పరీక్షలు నిర్వహించాలని కాలనిర్ణయ పట్టికలో సూచించారు. ఒక సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు ఒకేసారి ఐదు తరగతులకు ప్రశ్నాపత్రం ఏ విధంగా అందజేయగలడన్న సమస్యకు సమాధానం దొరకడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభం ఆలస్యం కావడం వల్ల పరీక్షలు ఆలస్యమయ్యాయి. సాధారణంగా ఈ సమయానికి త్రైమాసిక పరీక్షలు పూర్తి కావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ తీసుకుంటున్న నిర్ణయాలు గందరగోళానికి గురిచేస్తున్నాయి.

ఫిబ్రవరి నాటికి రీ సర్వే పూర్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో మిగిలిన రీ సర్వే పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్నారు. హక్కు పత్రాల జారీ, జగనన్న శాశ్వత భూ హక్కుకు సంబంధించిన రీ సర్వే, వివాద స్థలాలపై చర్యలు, మ్యుటేషన్లపై గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జిల్లాలో వారంలోగా మరో 22 వేల భూ హక్కు-భూ రక్ష పత్రాలను జారీ చేయాలని ఆదేశించారు. రీ సర్వే అనంతరం కొలతలు పని పూర్తి చేయాలన్నారు. సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాల్లో భూయజమానులకు జగనన్న భూహక్కు - భూ రక్ష పత్రాలు జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. మరో వారంలో 22 వేల పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లను ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో జగనన్న శాశ్వత భూ హక్కు - భూరక్ష పత్రాల జారీలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కలెక్టర్‌ను అభినందించారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, భూసర్వే రికార్డుల శాఖ సహాయ సంచాలకులు కె.ప్రభాకరరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న పీడీ చిట్టిరాజు

రెండు పూటలా 'ఉపాధి'

డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు

కోటబొమ్మాళి, సంతబొమ్మాళి : రెండు పూటలా ఉపాధి హామీ పనులు చేయడం ద్వారా కూలీలు గరిష్ట కూలి రూ.250 పొందవచ్చని డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు అన్నారు. కోటబొమ్మాళి మండలం చిన్నబమ్మిడి, సంతబొమ్మాళి మండలంలోని తోటాడ, ఎరుకన్నపేటలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను గురువారం పరిశీలించారు. అనంతరం సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు రెండు గంటల పాటు పనిచేయాలన్నారు. దీనివల్ల గరిష్ట కూలితో పాటు సొంత గ్రామాల్లో సుస్థిర వనరులు ఏర్పడతాయన్నారు. ఉపాధి పనులను సొంత పనుల్లా భావించాలని కోరారు. కూలీలకు కొలతల్లో అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని, పారదర్శకంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి మండలంలోనూ రోజుకు 2,500 మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని లక్ష్యాలను నిర్దేశించారు. కార్యక్రమంలో ఎపిడి డి.మురళీకృష్ణ, ఇసి టి.రాంబాబు, మునేందర్, ఎపిఒలు వాసునాయుడు, జి.హరిప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చేపడుతున్న అండర్ టన్నెల్ పనులు

అండర్ టన్నెల్ నిర్మాణం

ఆమదాలవలస : మండలంలోని కనుగులవలస వద్ద రైల్వే గేటు పక్కన అండర్ టన్నెల్ నిర్మాణాన్ని రైల్వే అధికారులు గురువారం చేపట్టారు. ఈ నిర్మాణంలో రెండు భారీ క్రేన్లు, ఆరు జెసిబిలతో పాటు రైల్వేలోని పలు శాఖలకు చెందిన పది మంది ఉన్నతాధికారులు, 50 మంది సిబ్బంది, వంద మంది కార్మికులు భాగస్వామ్యమయ్యారు. సుమారు రూ.రెండు కోట్లతో అండర్ టన్నెల్ నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణ పనుల నేపథ్యంలో సుమారు ఐదు గంటల పాటు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. ప్రతిరోజూ సుమారు పది వేల మంది వరకు రాకపోకలు సాగిస్తూ ఉంటారని, అటువంటి వారికి అంతర్గత మార్గం వల్ల ఇబ్బందుల్లేని ప్రయాణం ఉండబోతుందని ఏఇఎన్ ఎం.వి రమణ చెప్పారు. అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించడంతో పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు.

ఎంపిఎఫ్‌సి లక్ష్యాలు సాధించాలి

శ్రీకాకుళం అర్బన్ : రాష్ట్రంలో ఫేజ్-3 కింద నిర్మించనున్న 140 మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ (ఎంపిఎఫ్‌సి) గోదాముల లక్ష్యాలను సాధించాలని సహకార శాఖ కమిషనర్ అహ్మద్‌బాబు ఆదేశించారు. ఎంపిఎఫ్‌సి, ఐల్ మిల్, కూలింగ్ యూనిట్స్ (బిఎంసియు), ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్స్ (ఎఎంసియు) నిర్మాణాలపై గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఫేజ్-1, 2లో మంజూరు చేసిన నిర్మాణాలు దాదాపుగా పూర్తవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం మూడో విడతలో 140 ఎంపిఎఫ్‌సి గోదాముల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు ఎం.కిశోర్, జిల్లా సహకార అధికారి ఎస్.సుబ్బారావు, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి కాశీశ్వరరావు, డిసిసిబి సిఇఒ డి.వరప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ వివాదాలకు స్వస్తి

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రీ సర్వేతో వివాదాలు లేని భూమి లభిస్తుందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పెద్దపాడులోని క్యాంపు కార్యాలయంలో భూ హక్కు పత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకంలో భాగంగా రూ.వెయ్యి కోట్లతో పారదర్శకంగా రీ సర్వే చేసి భూ హక్కు పత్రాలను అందిస్తున్నామన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని రీ సర్వేను చేయిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో భూ తగాదాలకు భూమికి సంబంధించిన సరైన రుజువు చూపే రికార్డులు లేకపోవడమే కారణమన్నారు. సర్వే పూర్తయితే గ్రామాల్లో స్నేహభావం పెంపొందుతుందన్నారు. కోర్టులు, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగే రోజులు పోతాయన్నారు. ప్రతి సచివాలయంలో రిజిస్ట్రేషన్‌కు వెసులుబాటు కల్పిస్తున్నామని చెప్పారు. రిజిస్ట్రేషన్ రోజునే మ్యుటేషన్ అయ్యేలా చూస్తామన్నారు. జిల్లాల విభజన, భూ సర్వే,

భూ హక్కు పత్రాలను అందజేస్తున్న మంత్రి ధర్మాన

రెవెన్యూ డివిజన్ల విభజన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మార్పులు రెవెన్యూ శాఖను ప్రజలకు చేరువచేసేందుకు తీసుకున్న ప్రత్యేక నిర్ణయాలు అని తెలిపారు. విశాఖ రాజధాని ఏర్పాటుకు ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ బొడ్డేపల్లి శాంతి, తహశీల్దార్లు ఎన్.వెంకటరావు, ఎస్.సుధాసాగర్, గార ఎంపిపి గొండు రఘురాం, వైసిపి నాయకులు అంబటి శ్రీనివాసరావు, ఎంఎంసి చైర్మన్ మూకళ్ల తాతబాబు, చిట్టి జనార్ధనరావు, మార్పు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు మహాసభల లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నగరంలో ఈనెల 3, 4 తేదీల్లో నిర్వహించే సిఐటియు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు, నాయకులు ఎ.సత్యనారాయణ, ఎం.ఆదినారాయణ మూర్తి పిలుపునిచ్చారు. నగరంలోని డైమండ్ పార్క్ వద్ద మహాసభల లోగోను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడో తేదీన నగరంలోని ఏడు రోడ్ల కూడలి నుంచి జి.టి రోడ్డు మీదుగా డైమండ్ పార్కు వరకు కార్మిక సంఘాల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డైమండ్ పార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నామన్నారు. మహాసభలకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.నర్సింగరావు, ఎం.ఎ గఫూర్ హాజరు కానున్నారని చెప్పారు. కార్మిక సమస్యలపై సిఐటియు సమరశీల పోరాటాలు చేస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ యజమానులకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులకు ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చాలని చూస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 70 లక్షలమంది కార్మికుల కనీస వేతనాలను 15 ఏళ్లుగా సవరించకపోవడంతో తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారని, తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద పరిశ్రమల్లో లక్షల మంది కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూపాయి కూడా భారం పడదని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐక్య పోరాటాలతో కార్మిక వర్గం హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మండిన హరనాథరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎ.మహేశ్వరరావు, ఎ.లక్ష్మణరావు, ఎం.వరప్రసాదరావు, జి.చిన్నారావు, ఉప్పాడ సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో 18 నుంచి 19 ఏళ్ల యువతపై దృష్టిసారించి ఓటర్లుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఎస్.హెచ్ నితీష్ వ్యాస్ అన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలన్నారు. కళాశాల విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయడం ద్వారా నమోదు సులభతరం అవుతుందని సూచించారు. ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానం వేగవంతం చేయాలన్నారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి, డిఆర్‌ఒ ఎం.రాజేశ్వరి, ఆర్‌డిఒ బి.శాంతి ఇతర అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి తదితరులు

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం నుంచి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వరకు ఎయిడ్స్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎయిడ్స్‌పై అపోహలు వద్దని చెప్పారు. రక్త పరీక్షలు చేసినప్పుడు వైద్య సిబ్బంది జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అనురాధ, డిఎస్‌పి మహేంద్ర, సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు, యువజన సర్వీసు శాఖ అధికారులు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహనరావు, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి ఉమామహేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ఎయిడ్స్ సోకిన వారు అధైర్య పడొద్దు

ఎయిడ్స్ సోకిన వారు అధైర్యపడవద్దని జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ నోడల్ అధికారి ఎస్.అనురాధ అన్నారు. ఎయిడ్స్ సోకిన వారిని అంటరాని వారిగా చూడకుండా మనతో సమానంగా చూడాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది థీమ్ సమానత్వమని చెప్పారు. 2030 నాటికి కొత్త ఇన్ఫెక్షన్ రాకుండా ఎయిడ్స్‌ను నివారించాలన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోని సిల్వర్ జూబ్లీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఎయిడ్స్ రక్తమార్పిడి వల్ల స్త్రీ, పురుషుల సంపర్కం వల్ల వస్తుందన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వివరించారు. హెచ్‌ఐవి చాలా రోజుల వరకు బయటపడదన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో రక్త పరీక్షలు చేస్తారని, నిర్ధారణ అయితే ఎఆర్‌టి సెంటర్‌లో మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. జిల్లాలో ఆరు వేలకు పైగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఎయిడ్స్‌తో మరణించిన వారు చాలా తక్కువగా ఉన్నారని వివరించారు. ఎయిడ్స్‌పై వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఎయిడ్స్ నియంత్రణలో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. తొలుత కళా బృందంతో పాటల ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఎస్‌ఒలు ప్రసాదరావు, మంత్రి వెంకటస్వామి, యువిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.సురేఖ, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక యాత్రకు 'ఐతమ్' విద్యార్థులు

టెక్కలి రూరల్ : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సూచన మేరకు ఏకభారత్ శ్రేష్ఠభారత్ విభాగం ఆధ్వర్యాన విద్యా వైజ్ఞానిక యాత్రలో భాగంగా చారిత్రాత్మకమైన తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ సందర్శనకు టెక్కలిలోని ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు బయలుదేరారు. బస్సును సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జెండా ఊపి గురువారం ప్రారంభించారు. యుజిసి దేశవ్యాప్తంగా గుర్తించిన వంద సంద్యగా కట్టడాలు, నగరాల్లో విద్యార్థులకు వైజ్ఞానిక యాత్రలు నిర్వహించాలని కోరిన జాబితాలో వరంగల్ ఒకటని ఐతమ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు. సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి వందల ఏళ్ల కిందట చేపట్టిన నిర్మాణాలను నేటి ఆధునాతన సాంకేతికతతో ఎలా అనుసంధానం చేయాలన్న విషయాలను విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. యాత్రకు ఐతమ్ నుంచి 29 మంది విద్యార్థులు, ఇద్దరు అధ్యాపకులను ఎంపిక చేసి ప్రోత్సహిస్తున్న డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్ శ్రీనివాసరావు, పలు విభాగాల హెచ్‌ఒడిలకు ఐతమ్ నోడల్ ఆఫీసర్ ఎస్.భాస్కరబాబు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ

పలాస : గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అధికారులకు సూచించారు. కాశీబుగ్గలోని ప్రగతి భవనంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షలు మంజూరుతో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలాస మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి బిల్లులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎంపిడిఒ ఎస్.రమేష్ నాయుడు, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S. 261/2020

Between:
MYLAPALLI YELLAMMA
...Plaintiff
And:
BARRI CHINNARAO AND ANOTHER
...Defendants

To,
BARRI HARISH (D2) S/o Chinnarao aged 25 years Kunduvanipeta village Ippili (Po) Srikakulam (Mandal &District)

Please take notice that the above suit is posted to **6/12/2022** for your appearance in court. You are informed to appear on the said date at **10.30 A.M.** in the forenoon in person or through an Advocate and if you fail to appear on the aforesaid date the matter will be decided exparte on merits.

(Order of the Honourable court of the Principal Junior Civil judge at Srikakulam)

B.MADANA MOHAN RAO
Advocate for the Plaintiff,
New Colony, Srikakulam,
Phone : 9440828340.

ఆర్థికసాయం అందజేస్తున్న గౌతు శిరీష

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల స్నేహ బంధాలు మెరుగుపడతాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో గురువారం మండలంలోని బొడ్డపాడులో ఈనెల 3, 4 తేదీల్లో జైభీమ్ యువజన సంఘం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడీ పోటీల పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1992లో జైభీమ్ యువజన సంఘం ఏర్పడి విద్య, వైద్య, క్రీడా సంస్కృతి కార్యక్రమాలు చేపట్టడాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం కబడ్డీలో ప్రథమ స్థానంలో గెలుపొందిన టీమ్‌కు బహుమతిగా రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కిక్కర ఢిల్లీ, దువ్వాడ సంతోష్, కొవ్వూరు సురేష్, ధనుంజయ, కుమార్ రాజు, జోగారావు, భీమారావు, ఈశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల త్రినాథ్ దేవాలయ పున:నిర్మాణానికి గౌతు శిరీష రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9398815221, 9000345525 సెల్ నంబర్లను సంప్రదించాలని సభ్యులు కోరారు.

రేపటి నుంచి జిల్లాస్థాయి ఫెన్సింగ్ పోటీలు

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని టౌన్ హాల్ వేదికగా ఈ నెల 3న జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను కాకినాడలో ఈ నెల 5,6 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. అండర్-14 విభాగంలో నిర్వహించనున్న ఈ పోటీలకు 2008 నుంచి 2011 మధ్య జన్మించిన క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు. అండర్ -17 విభాగంలో పాల్గొనే వారు 1-1-2005 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వారి ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో, స్టడీ ధ్రువపత్రాలను తీసుకుని ఎంట్రీఫీజు చెల్లించి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. వివరాలకు ఫెన్సింగ్ కోచ్ జోగిపాటి వంశీని 7660874844 నంబరును సంప్రదించాలని పిలుపునిచ్చారు.

శంకుస్థాపన చేస్తున్న హెచ్‌ఎం వైకుంఠరావు

13 నుంచి జిల్లాస్థాయి క్రీడా పోటీలు

పలాస: క్రీడా మైదానం అభివృద్ధి చేసి ఈ నెల 13 నుంచి 16 వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నామని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్ల క్రీడా మైదానం అభివృద్ధికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోనల్ స్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలు పురస్కరించుకొని క్రీడా మైదానం అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలలోని ఏడు మండలాల్లో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయి ఎంపికలకు పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిని విజయవంతానికి ప్రతిఒక్కరూ సహాయ, సహకారాలు అందివ్వాలని కోరారు. కార్యక్రమం కమిటీ చైర్మన్ ఆర్.రమేష్‌బాబు, ఎంపిటిసి మాజీ సభ్యులు డి.వైకుంఠరావు, ఎ.రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు చెల్లూరి పద్మలోచన పాల్గొన్నారు.

నేడు అరసవల్లిలో కొబ్బరి చెక్కల వేలం

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో యాత్రికుల నుంచి వస్తున్న కొబ్బరి చెక్కలతో పాటు తలనీలాలు, ప్రావిజ న్స్‌కు సంబంధించి శుక్రవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఆలయ ఇఒ వి.హరిసూర్యప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయం లోని అనివేటి మండపంలో నిర్వహిస్తున్న ఈ వేలం పాటకు అర్హులు పాల్గొవాలని పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివిధ అంశాలపై పాట సాగుతుందన్నారు. ఆలయ ప్రధాన అర్చకు లు ఇప్పిలి శంకరశర్మ, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

జాగ్రత్తలతోనే ఎయిడ్స్ నియంత్రణ

ప్రజాశక్తి- జిల్లా విలేకరుల యంత్రాంగం

సరైన అవగాహన లేకపవడంతోనే అనేకమంది ఎయిడ్స్ భారిన పడుతున్నారని కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మానవహారం చేపట్టి, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. అదే విధంగా స్థానిక కళ్యాణి ఆంగ్ల పాఠశాల, ఎస్విజె విద్యా సంస్థల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ జె.పాపారావు, నర్సింహకుమార్ దాస్, జి.విష్ణుమూర్తి, పి.హరి, కళ్యాణి, ఎస్విజె ఉపాధ్యాయులు బిందుమాధవి, ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి ఆధ్వర్యాన హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. జీడిపిక్క బొమ్మ వద్ద మానవహారం నిర్వహించడం. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నంనాయుడు, డాక్టర్లు పాల్గొన్నారు. అలాగే పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన ప్లకార్డులతో వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిబ్బన్ ఆకృతిలో కూర్చుని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు పాల్గొన్నారు. పలాస ప్రభుత్వ పాఠశాలలో

పోలాకి : రెడ్ రిబ్బన్ ఆకృతిలో కూర్చున్న విద్యార్థినులు

కవిటి : మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నిర్వహించిన కార్యక్రమంలో మహిళా మార్గదర్శి కోఆర్డినేటర్ సుమశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు, మెడికల్ ఆఫీసర్ సాయి కిరణ్, సుమశ్రీ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం కమిషనర్ రమేష్, ట్రక్కర్ ఇంటర్ వెన్సన్, ఏరియా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన పట్టణ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆస్పత్రి వైద్యులు ఎస్.అనూష, నీలిమ, పి.దుదిస్టి, మహిళ మార్గదర్శి సిబ్బంది సుశీల, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.తవిటి నాయుడు అధ్యక్షతన బూర్జ పిహెచ్‌సి ఆధ్వర్యాన కళాశాల నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకూ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పోలాకి మండలం గంగివలసలో ఎయిడ్స్‌పై నిర్వహించిన అవగాహనా సదస్సులో పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనాథ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కెజిబివి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మేరకు రెడ్ రిబ్బన్ ఆకృతిలో విద్యార్థినులు కూర్చున్నారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ, బగాది వెంకటరమణ, ఆయుష్ వైద్యాధికారి పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలి విద్యార్థులు ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దుగ్గివలస రాంప్రసాద్ ఎస్ఐస కూటికుప్పల కృష్ణప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంతోష్ కుమార్, ఫాల్గుణరావు కళాశాల అధ్యాపకులు చిన్నారావు, లైబ్రేరియన్ రామారావు రమేష్‌సాహూ పాల్గొన్నారు.

కొత్తూరు వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక నాలుగు రోడ్ల కూలి వద్ద ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డి.కిషోర్ కుమార్, రామకృష్ణ, హేమలత, కళాశాల డైరెక్టర్ గేదెల కృష్ణారావు, కంట్రోలర్ చింతాడ భాస్కరరావు, అధ్యాపకులు జి.మహేష్‌బాబు, దిల్లేశ్వరరావు, సురేష్ ఆస్పత్రి హెడ్ నర్సు విజయలక్ష్మి పాల్గొన్నారు. అలాగే నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నిర్మల ఆధ్వర్యాన విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

టెక్కలి ఓక్లాండ్ ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణ ఆకారాన్ని పోలే విధంగా చిన్నారులు కూర్చుని ఆలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లా మధులత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్

శ్రీకాకుళం : అవగాహన కల్పిస్తున్న చక్రవర్తి

టెక్కలి : రిబ్బన్ ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు

డి.రామారావు ఆధ్వర్యాన ఎయిడ్స్ నివారణ దినోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో ర్యాలీని చేపట్టి ఎయిడ్స్ నిర్మూలనపై నినాదాలు చేశారు. అలాగే మండలంలోని కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.సునీత, ఎన్ఎస్ఎస్ పిఒ రమణ, ఉపహార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన ఎయిడ్ నివారణ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు.

శ్రీకాకుళం నగరంలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ నియంత్రణపై డైరెక్టర్ బి.చక్రవర్తి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్, ఎపిఒ మధు పాల్గొన్నారు. జలుమూరు పిహెచ్‌సి వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యాన అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఆయనతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

శ్రీకాకుళం రూరల్ ఒప్పంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన విద్యార్థులతో నిర్వహించిన అవగాహనా ర్యాలీలో హెచ్‌ఎం పి.దాలినాయుడు, జీవశాస్త్రం ఉపాధ్యాయులు సిహెచ్.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు

ప్రజాశక్తి- పోలాకి

రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రతి ధాన్యపు గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకిలోని రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ పంటలు కొనుగోలుకు ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించిందన్నారు. అందుకు రైతులు ధలారుల మాటలు నమ్మవద్దని సూచించారు. రైతులు పండే పంటలను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు అశ్రద్ధ చేయకుండా ఈ-క్రాప్ చేసి ఉండాలన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, ఎడిఎ రవీంద్ర భారతి, ఎఒ చిరంజీవి, సొసైటీ సిఇఒ బి.రాంబాబు, తహశీల్దార్ శ్రీరాములు, సూపరింటెండెంట్ సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.

పోలాకి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

నందిగాం : ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దళారుల ప్రమేయం లేకుండా రైతుల వద్ద నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తామని ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి తెలిపారు. మండలంలోని పెద్దతామరాపల్లి రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తమరి దేవేంద్రావు, మడపాల తిరుపతిరావు, ఎంపిటిసిలు సైలాడ లావన్న, అంబోడి విష్ణు, టి.రామారావు, జీరు లక్ష్మణ్‌రెడ్డి, ధాన్యం కొనుగోలు మోనిటరింగ్ అధికారి బి.తిరుపతిరావు పిఎసిఎస్ సిఇఒ రామారావు పాల్గొన్నారు.

న్యాయవాదుల దీక్ష విరమణ

టెక్కలి: ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ టెక్కలి ఏరియా ఆస్పత్రి ఆవరణలో మరమ్మతులు చేసిన భవనంలో టెక్కలి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు భవనాలను తరలించాలని రెండు రోజులుగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన ప్రస్తుత కోర్టు భవనాల వద్ద చేపట్టిన రిలే నిరాహర దీక్ష శిబిరం నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌తో చర్చించి తీసుకొచ్చిన అనుమతి పత్రంతో పత్రంతో గురువారం న్యాయవాదుల దీక్షా శిబిరాన్ని సందర్శించారు. న్యాయపరమైన డిమాండ్ సాధనకు చేస్తున్న దీక్షను విరమింపజేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ధర్మరాజుని కోరారు. కొద్ది సేపు న్యాయవాదుల అభిప్రాయాన్ని విన్న తర్వాత కమిషన ర్ దగ్గర నుంచి తీసుకొచ్చిన అనుమతి పత్రం చూపించి దీక్షను విరమింపజేయించారు. సమస్య పరిష్కారంలో దువ్వాడ స్పందించిన తీరుపై బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు అభినందనలు తెలిపారు.


అనుమతి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

అంతకుముందు న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్ సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు. దువ్వా డతో పాటు ఎంపిపి ఆట్ల సరోజనమ్మ, సర్పంచ్ గొండేల సుజాత, పిఎసిఎస్ చైర్మన్ పొన్నాన జనకమోహనరావు, (చంటి), ఉపసర్పంచ్ గండి విశ్వశాంతి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ధర్మరాజు, దాడి ధర్మారావు, జిల్లా కార్యదర్శి దివ్వల వివేకానంద, వైకుంఠరావు పాణిగ్రాహిపాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- పొందూరు

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రగి సెంటు భూమికీ సాగునీరును అందజేయడమే తన లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని తాడివలస పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా జలజీవన్ మిషన్‌లో భాగంగా తాడివలసలో రూ.91 లక్షలతోను, లచ్చయ్యపేటలో రూ.20 లక్షలతోను, వెంకమ్మపేటలో రూ.17 లక్షలతో ఇంటింటా తాగునీటి కుళాయి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారీల బారిన పడి ఏ రైతు మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వమే నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని అన్నారు. రెల్లిగెడ్డను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా పనిచేసే అధికారులను నెత్తిన పెట్టుకుంటానని పేర్కొన్నారు. తాడివలస నాది అని అధికారులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు.

ముందుగా శాశ్విత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా మండలంలో పలు గ్రామాల్లో నిర్వహించిన సర్వే మేరకు హక్కుదారులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ జయంతి, తహశీల్దార్ ఎస్.గణపతిరావు, జెడ్‌పిటిసి లోలుగు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ సీతారాం

కాంతారావు, ఎంపిపి కిల్లి ఉషారాణి, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ పి.పి.సూర్యనారాయణ, జెఇ చైతన్య, ఎఒ బాబ్జి, ఎపిఎం శ్యామలరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైస్ ఎంపిపి ప్రతినిధి వండాన వెంకటరావు, పొందూరు సర్పంచ్ రేగడి లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, మండల మహిళా అధ్యక్షులు తమ్మినేని కృష్ణకుమారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని కొల్లివలస పంచాయతీ సుంకరాడ కూడలి వద్ద ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... ఆముదాలవలస మండలం తిమ్మాపురానికి చెందిన సమితి గోవిందరావు (48) పాలకొండ బీరువాలు తయారీ షాపులో పనిచేస్తున్నారు. రోజులానే గురువారం ఉదయం విధులకు బైక్‌పై వెళ్తున్నారు. సుంకరాడ వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గోవిందరావు రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో గోవిందరావు తీవ్రంగా గాయపడడం వెంటనే స్థానికులు 108లో జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య దుర్గమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇన్‌ఛార్జి ఎస్ఐ రఘునాథ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భయం భయం

మండలంలోని డొంకలపర్త నుంచి కొల్లువలస కూడలి మధ్యలో ఐదు రోజుల్లో ఎనిమిది మందికి గాయాలు పాలయ్యారు. అందులో ఇద్దరు మృతి చెందారు. మరో ముగ్గురు విశాఖపట్నం, శ్రీకాకుళం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడంతో వాహనదారులు భయాందోళన గురవుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పలాస: ఈ నెల జిల్లా కేంద్రంలో 3, 4 తేదీల్లో నిర్వహించనున్న సిఐటియు జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఎన్.గణపతిరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాశీబుగ్గలో పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాలపై సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.లావణ్య, జి.జ్యోతి, పి.మీన, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.సునీత, ఆటో యూనియన్ నాయకులు వి.కృష్ణారావు, ఎం.వీరాస్వామి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం నాయకులు బి.శశిరేఖ, బసంతి పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నందిగాం : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఈ నెల 8 9 10 తేదీల్లో నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లి ఎల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక మండల కార్యాలయ ప్రాంగణంలో గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అవగానిపాడులో వ్యవసాయ కార్మిక సంఘాన్ని పుచ్చలపల్లి సుందరయ్య మొట్టమొదట ప్రారంభించారని, ఆనాటి నుంచి ఇప్పటి వరకు 80 లక్షల మంది కార్మికులు దేశవ్యాప్తంగా ఉన్నారని తెలిపారు కష్టజీవుల హక్కుల, చట్టాల సాధనకు సమరశీల పోరాటాలతో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకలు పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన సాంబమూర్తి, సంఘ ప్రతినిధులు ఎం.దాలయ్య, టి.యశోద, ఆగూరు మహాలక్ష్మి పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

తరగతి గదిని పరిశీలిస్తున్న డిఇఒ పగడాలమ్మ

పొందూరు: అభ్యసనలో వెనుబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని డిఇఒ జి.పగడాలమ్మ పేర్కొన్నారు. మండలంలోని లైదాం ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యం పెంపొందించేలా ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. జెవికె కిట్లు ప్రతి విద్యార్థికీ అందించడంతో పాటు ఎండిఎం మెనూ సక్రమంగా అమలు చేసేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించారు.

'రాష్ట్రానికి ఇదేం ఖర్మ'

కవిటి: ఇప్పటి వరకు బాదుడే బాదుడు అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న ఇష్టారాజ్యం పాలన, అధిక ధరలు, అనవసర ఖర్చులు తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేశామని, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇకపై ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బెందాలం అశోక్ సూచిం చారు. ఈ మేరకు మండలంలోని రామయ్యపుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్‌ను పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా చేపట్టాలని పిలుపునిచ్చారు.టిడిపి నాయకులువెంకటరమణ, బెందాలం రమేష్, బాసుదేవ్ ప్రధాన్, పుల్లట సంతోష్, వజ్జ రంగారావు పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించాలి



సోంపేట: వచ్చే ఎన్నికల్లో యాదవులకు సముచిత స్థానాలు కల్పించాలని, అలా కల్పించినప్పుడే తమ మద్దతు ఉంటుందని యాదవ రాజకీయ ఐక్యవేదిక సభ్యులు స్పష్టం చేశారు. ఈ మేరకు సోంపేటలో గురువారం ప్రయివేట్ కళ్యాణ మండపంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన యాదవుల సంఘ సభ్యులు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఈ ఐక్యవేదిక ఏర్పాటు చేశామన్నారు. ఏ పార్టీ అయినా సరే జిల్లాలో యాదవులకు తగిన స్థానాలు కల్పించినప్పుడే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లాలో యాదవులకు రెండు అసెంబ్లీ స్థానాలు, ఐదు ఎంపిపిలు, ఐదు జెడ్‌పిటిసిలు ఒక మున్సిపల్ కార్పొరేషన్, రెండు మార్కెట్ కమిటీ చైర్మన్లు, జెడ్‌పి, డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్‌లో ఏదో ఒక కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. డిసెంబరు 18న కంచిలిలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించా రు. దట్టి అజయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో యదవుల సంఘం నాయకులు నర్తు రామారావు, నర్త నరేంద్ర యాదవ్, కాల్ల ధర్మారావు యాదవ్, సాలిన ఢిల్లీ, ఉలాల బాలయ్య, అందాల శేషగిరి, దాసరి రాజు, కడియాల ప్రకాష్, కాళ్ల జయదేవ్ పాల్గొన్నారు.

ఆక్రమణదారులకు నోటీసులు

సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

గ్రామస్తులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

కోటబొమ్మాళి: ప్రభుత్వ భూములను అక్రమించుకున్న వారికి 15 రోజులు లోగా నోటీసులు జారీ చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి కోటబొమ్మాళి పంచాయతీ కార్యదర్శి రఘుపాత్రుని యోగేశ్వరరావుకు, విఆర్‌ఒ పేడాడ అకిల్‌కు ఆదేశించారు. కోటబొమ్మాళి పాత చేపల మార్కెట్ వద్ద ఎప్పటి నుంచో ఉన్న దుకాణాదారులను ఖాళీ చేయించి ఆ స్థానంలో పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా షాపులు నిర్మించి ఇస్తామని చెబుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు ఇటీవల సబ్ కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలం గ్రామకంఠంలో ఉందని, అన్ని నిబంధనలు పాటించి ఈ స్థలంలో ప్రభుత్వ ఆధీనంలో షాపులు నిర్మిస్తామని కార్యదర్శి, విఆర్‌ఒలు కలెక్టర్‌కు తెలిపారు. అలాగే ఈ పంచాయతీలో టిడిపి నాయ కులు గతంలో ప్రభుత్వ భూములను పెద్దఎత్తున అక్రమించుకుని ఆ స్థలాల్లో భవనాలు, షాపులు, చెరువులు అక్రమించి రైస్ మిల్లులు నిర్మించుకు న్నారని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు సబ్‌కలెక్టర్‌కు తెలిపారు. ఆయన వెంటనే స్పందిం చి అక్రమణలు నిజమైతే వారికి నోటిసులు జారీ చేసి, వాటిని తొలగించాలని ఆదేశించారు. మం డల పరిషత్ ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

విఆర్‌ఒ, సర్వేయర్ సస్పెన్షన్

ఆమదాలవలస : మండలంలోని వంజంగి గ్రామ సచివాలయ విఆర్‌ఒ రామారావు, సర్వేయర్ శ్రీకాంత్‌లను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశామని తహశీల్దార్ వై.వి.పద్మావతి గురువారం తెలిపారు. కలెక్టర్ నుంచి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. వంజంగి పంచాయతీలోని జగనన్న కాలనీలో నిర్మాణాల జాప్యంపై పలుమార్లు వీరిని హెచ్చరించినా, పనుల పురోగతిలో ఎటువంటి కదలిక లేకపోవడంతో కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా కలెక్టర్ వారం రోజుల క్రితమే సస్పెండ్ చేసినట్లు ఆదేశాలు జారీ అయినా... తహశీల్దార్ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండటంపై పలు అనుమానాలకు తావిస్తోంది. నియోజకవర్గాల్లో సస్పెండ్ అయిన ఉద్యోగులు కలెక్టర్‌ను కలిసి ఆమదాలవలసలో చర్యలు తీసుకోలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో అప్పటికప్పుడు సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఓటు వజ్రాయుధం

ఇచ్ఛాపురం : మాట్లాడుతున్న ఆర్‌డిఒ సీతారామ్మూర్తి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్‌డిఒ సీతారామ్మూర్తి సూచించారు. స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థలో ఓటర్ నమోదుపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. విద్యా సంస్థలు చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. తులసీదాస్ మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కలిపించిన హక్కు అని, ఎవరూ విస్మరించడం మంచిది కాదని అన్నారు. ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, ఎలక్షన్ డిటి శ్రీహరి, రెవెన్యూ సర్వేయర్ తవిటినాయుడు, విద్యాసంస్థల కో-ఆర్డినేటర్ చాటల నీలిమ పాల్గొన్నారు.

నరసన్నపేట : ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి సమాజాన్ని నిర్మించేందుకు ఓటు వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని డిటి టి.శరత్ సూచించారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఓటర్లకు క్రమబద్ధమైన అవగాహన, ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల భాగస్వామ్యం (స్వీప్)పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్ ఓటు హక్కు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికల్లో ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్‌ఒ ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకులు పద్మనాభం, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నరసన్నపేట : మాట్లాడుతున్న డిటి శరత్

టెక్కలి: రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా టెక్కలి గిరిజన బాలూరు రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యాన నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని ప్రాథమిక హక్కులు, విధులు, బాల్య వివాహ నిషేధ అంశాలపై వ్యాసాలను రాశారు. మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత, టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజచక్రవర్తిలు విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.తులసిరామ్ పాతక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిగాం : పాసు పుస్తకాలను అందజేస్తున్న ఎంపిపి శ్రీరామ్మూర్తి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పోలాకి

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.శ్రీరాములు అధ్యక్షతన జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం ద్వారా రైతులకు పాస్ పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అవినీతి లేని, పారదర్శకంగా పరిపాలన సాగిస్తుంటే ప్రతిపక్షంలో ఉన్న వారు చూడలేక ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. భూ తగాదాలు లేకుండా చేసేందుకు రూ.వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి ఆధునిక పద్ధతిలో భూ రీసర్వే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. అనంతరం కొండలక్కివలస, ఓదిపాడు,గంగివలస, గాతలవలస, ఉరజాం, కొండకొత్తపేట రెవెన్యూ పరిధిలోని రైతులకు పాస్ పుస్తకాలు అందచేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయిడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, దుంపల భాస్కరరావు, వైస్ ఎంపిపిలు కలగదండు తాతారావు, కోట అప్పారావు, డిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నందిగాం రైతుల, రైతు కూలీల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలోని చిన్నారి గోకర్లపల్లి, ఆగర్ల గోకర్లపల్లి గ్రామాల్లో రీ సర్వేలో భాగంగా జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం కింద రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, తహశీల్దార్ టి.సుధారాణి, వైస్ ఎంపిపి సువ్వారి వసంత్ కుమార్, డిటిలు కె.భాగ్యలక్ష్మి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు

అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - పొందూరు

అనుమతులు లేకుండా క్వారీలు నిర్వహిస్తున్నవారిపై చట్టపరంగా చర్యలు చేపడతామని జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఎడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలంలోని రాపాకలో ఉన్న పలు క్వారీలపై గురువారం మైనింగ్ విజిలెన్స్ అధికారులు, స్థానిక రెవెన్యూ అదికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. క్వారీల్లో పనులు చేపడుతుండగా ఒక్కసారిగా వాహనంతో అధికారులు రావడంతో పలువురు వాహనాలను విడిచిపెట్టి పారిపోయారు. దీంతో అక్కడ పనిచేస్తున్న రెండు ప్రొక్లెయినర్లు, మూడు ట్రాక్టర్లు, లారీని పట్టుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ ఉన్న అన్ని క్వారీలకు సంబంధించిన లీజులు రద్దు అయ్యాయని, మరలా లీజులు పొందాల్సి ఉందని అన్నారు. కానీ, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ చేపడుతున్నట్లు మా దృష్టికి రావడంతో దాడులు నిర్వహించామని తెలిపారు. ఎనిమిది నెలల క్రితం క్వారీల లీజులు రద్దు అయినా మైనింగ్ ప్లాన్, ఇసిలు లేకుండా క్వారీలు నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ జరగకుండా చూడాల్సిన అధికారం స్థానిక తహశీల్దార్, ఆర్ఐ, రెవెన్యూ అధికారులకు ఉందన్నారు. క్వారీలోకి ఎటువంటి వాహనాలు వెళ్లకుండా కొండచుట్టూ గోతులు తవ్వనున్నట్లు తెలిపారు. ఈయనతో పాటు ఆర్ఐ ఈశ్వరరావు, సర్వేయర్ ప్రసాద్, విఆర్ఒ బలరాం, విఆర్ఎ త్రినాథరావు ఉన్నారు.

గడపగడపకు సంక్షేమం

ప్రజాశక్తి - గార

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపక్కు ప్రభుత్వం కార్యక్రమం గార మండలం తూలుగులో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వొద్దని విపక్షాలు అంటున్నాయని, ప్రజలు ఆర్థికంగా బలపడేందుకు ఈ పథకాలు తోడ్పడుతుంటే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వారి విమర్శలను గ్రామాల్లో ప్రతిఒక్కరూ తిప్పి కొట్టాలన్నారు. గార మండలంలో రూ.1077 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించాలన్నారు. గ్రామాల్లో స్కూళ్లు రూపు రేఖలే మారాయని, వీటికి తోడు సచివాలయాల పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టి అక్కడు నుంచే ప్రజలకు పరిపాలన అందిస్తామని తెలిపారు. సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యాన సంధ్యారాణి, ఎంపిపి గొండు రఘురాం, తహశీల్దార్ సనపల సుధాసాగర్, ఎంపిడిఒ రాంమోహన్, వైస్ ఎంపిపి బరాటం రామశేషు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ముంజేటి కృష్ణ, గొండు కృష్ణ, మార్పు మన్మథరావు, పీస శ్రీహరి, మార్పు పథ్వి, కెప్టెన్ ఎర్రన్న పాల్గొన్నారు.

గార : పోస్టర్‌ను అందజేస్తున్న మంత్రి ధర్మాన

జలుమూరు : పోస్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రావాలి

ఆమదాలవలస: వైఎస్ఆర్ జగనన్న కాలనీ లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు సమాయత్తం కావాలని శాసనసభ స్పీకర్ సీతారాం సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని రెండో వార్డు కృష్ణాపురంలో ఇంటింటా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి వర్తింపును వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఎఇ కె.అప్పలనాయుడు, బి.రమేష్‌కుమార్, పి.శ్రీనివాసరావు, ఎ.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

జలుమూరు : గడపగడపకు సంక్షేమం అందించిన ఘనత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందనిఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని గొటివాడలో ఎంపిపి వాన గోపి ఆధ్వర్యాన గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ఇప్పటివరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి పోస్టర్లను అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ మొజ్జాడ శ్యామలరావు, జెడ్‌పిటిసి మెండ విజయశాంతి, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, అల్లాడ పిఎసిఎస్ చైర్‌పర్సన్ పొన్నాన ముసలినాయుడు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన

మెళియాపుట్టి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జె.శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కార్యక్రమం అంతా రైతు భరోసా కేంద్రం ద్వారానే చేపడుతున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలులో సొసైటీ, ఆర్‌బికె సిబ్బంది, రెవెన్యూ అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే కొనుగోలుపై తీసుకోవాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. ఎడిషనల్ డైరెక్టర్ సిహెచ్.వెంకటరావు, పలాస ఎడి ఎల్.వి.మధుబాబు, తహశీల్దార్ పి.సరోజిని ఎఒ దానకర్ణుడు, సిఎస్‌డిటి భీమారావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బూర్జ : మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.రమణారావు అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించారు. మండలంలో 16 రైతు భరోసా కేంద్రాలు ఉండగా, 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్‌బికెలో కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్ విలేజ్ అగ్రికల్చర్, ఆఫీసర్ వాలంటీర్ ప్రతి గింజా కొనుగోలు చేస్తారని అన్నారు. అలాగే ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాథమిక వ్యవసాయ పరిషత్ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేశ్వరరావు, సివిల్ సప్లయి డిటి అమర్నాథ్ పాల్గొన్నారు

మెళియాపుట్టి : అవగాహన కల్పిసున్న జెడి శ్రీధర్

పలాస : మాట్లాడుతున్న సర్పంచ్ తిరుమలరావు

పలాస : వరి పంటకు ఈ క్రాప్ చేస్తే రైతుల నుంచి నేరుగా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని రెంటికోట సర్పంచ్ శాసనపురి తిరుమలరావు అన్నారు. మండలంలోని రెంటికోట పంచాయతీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో పలాస వ్యవసాయ శాఖ ఎఒ కిల్లి పోలారావు, ఎఇఒ పాపారావు, సచివాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులోని నీటిని మోటారుతో తోడిస్తున్న రైతన్న

సాగు కష్టాలు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

వరి పంటకు ఈ ఏడాది పెద్ద కష్టం వచ్చింది. సాగునీరు అందక రైతులు ఆపసోపాలు పడుతున్నారు. ఆలస్యం ఉబాలు జరిగిన సందర్భంలో పంట చేతికి అందడం ఆలస్యమవుతుంది. పంట చివరి దశలో వర్షాలు లేకపోవడం, వంశధారకు శివారు భూములకు నీరు కావడంతో రైతులు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్లుగా సాగునీరు వంశధార శివారు భూములకు అందకపోవడం వాపోయారు. పంట ఎండిపోతున్న దశను చూసిన రైతులు పంట దక్కించుకోడానికి ఉన్న ప్రతి అవకాశాన్నీ అర్రులు చాస్తున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో నగరంపల్లి రోడ్డు సమీపంలో ఉన్న చిన్నపాటి బందలో మోటారును పెట్టి ఎదురు పైపుల ద్వారా అర కిలోమీటరు దూరంలో ఉన్న పంట పోలాలకు నీటిన తరలిస్తున్నారు. దీంతో ఈ ఏడాది రైతులు సాగునీరు కోసం పడుతున్న అవస్థలకు అద్ధంపడుతుంది.

శ్రీముఖలింగేశ్వరుని హుండీ లెక్కింపు

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ అధికారులు

జలుమూరు : దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వర స్వామి కార్తీకమాస ఆదాయం రూ.12,03,025 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.ప్రభాకరరావు గురువారం తెలిపారు. ఇందులో స్వామివారి స్పెషల్ దర్శన టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.2,85,800, రుద్రాభిషేకం టికెట్ల ద్వారా రూ.4,940, కేశఖండన టిక్కెట్ల ద్వారా రూ.14,025, స్థల పురాణం పుస్తకాలు విక్రయం ద్వారా రూ.4,306, ఫొటోలు విక్రయం ద్వారా రూ.3,250, హుండీ ఆదాయం రూ.8,78,949, మిస్ లీనియస్ ద్వారా రూ.11,701 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

ఓదార్చుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - మెళియాపుట్టి

మండలంలోని ఎగువబంధపల్లి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం పరామర్శించారు. ఈ మేరకు బియ్యం, దుస్తులు, కూరగాయలు వితరణగా అందించారు. అలాగే ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని అందేలే కృషి చేస్తానని మామీనిచ్చారు. అనంతరం బందపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల విద్యాభివవృద్ధికి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. అలాగే మర్రిపాడు-సి సచివాలయ పరిధిలో దీనబందపురం పంచాయతీలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్ కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు యు.బాలరాజు, మండల కన్వీనర్ పల్లి యోగి, జనపరెడ్డి కన్నబాబు, పాడి అప్పారావు, పెద్దింటి చంద్రరావు, బెజ్జిపల్లి పాపారావు, నక్క బాబూరావు, తహశీల్దార్ పి.సరోజని, ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు పాల్గొన్నారు.

నేడు రణస్థలం మండల సమావేశం

రణస్థలం : 2 నెల 2న ఉదయం 11 గంటలకు మండల సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ వి.ధనుంజయరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజిని అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విధిగా ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పూర్తి సమాచారంతో అధికారులు హాజరుకావాలని సూచించారు.

పరిశీలిస్తున్న గడ్డెమ్మ

'పది' పరీక్షలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - జలుమూరు

పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలని బిసి కార్పొరేషన్ ఇడి, సోషల్ వెల్ఫేర్ ఎఫ్ఎసి డిడి ఆర్.గడ్డెమ్మ అన్నారు. జలుమూరు ఎస్‌సి బాలికల వసతి గృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వసతిగృహంలో మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే హాస్టల్లోని విద్యార్థినులకు వడ్డించనున్న రాత్రి భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినుల చదువు సామర్థ్యాలను తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదువుకున్నట్లయితే ఉత్తమ విజయాలను సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎసి ఎస్‌డబ్ల్యుఒ టి.సూర్యప్రభ, హాస్టల్ వార్డెన్ స్వర్ణలత ఉన్నారు.

'టిడిపి మాటామంతి'

ఇచ్ఛాపురం : టిడిపి మాటామంతి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మహిళలకు వివరించారు. టిడిపి మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి, 11వ వార్డు కౌన్సిలర్ ఆసీ లీలారాణి ఆధ్వర్యాన గురువారం మాటామంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వారు మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి తరువాత అన్నింటా రేట్లు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

నౌపడ : సంతబొమ్మాళి మండల కేంద్రంలోని 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ.రాజశేఖర్, ఎఇ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అర్హులందరికీ 'ఉపాధి'

ప్రజాశక్తి - సోంపేట

మండల పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కనీస కూలి వచ్చేలా అధికారులు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపిపి డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా 2022-23 బడ్జెట్‌కు సవరణలు చేసి 2024 బడ్జెట్‌ను ఆమోదించారు. సాగు కాలువల్లో పూడికలు తీయడం ద్వారా రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. అలాగే పైడిగం ఛానల్లో ఉపాధి పనులు చేయాలని సూచించారు. అనంతరం కొత్తగా నియమితులైన గ్రామ వాలంటీర్లకు నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి.వెంకటరమణ, ఎపిఒ ప్రమీల, వైస్ ఎంపిపి జి.శ్రీను, పిఎసిఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి దాస్

క్రీడాకారులకు అభినందనలు

కవిటి: ఇటీవల మండలంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో అద్భుత ప్రతిభ చూపిన ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో విజయాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ ఆకాంక్షించారు. మండలంలో ఇటీవల నిర్వహించిన పాఠశాలల క్రీడా పోటీల్లో కబడ్డీ జూనియర్ బాలికలు, బాలురు విభాగాల్లో తమ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని, అలాగే నియోజకవర్గ పరిధిలో కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం పాఠశాల ఆవరణలో విజేతలకు అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.మురళీప్రకాష్, పిఇటి లోకనాథం, ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.రాజబాబు, వెంకటేశ్వరరావు, భగవాన్, తేజేశ్వరి, కళ్యాణి, లక్ష్మిభాయ్, నాగరాజు, మురళీధర్, లింగరాజు, రామచంద్రరావు, ధనుంజయ పాల్గొన్నారు.

కవిటి : విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టెక్కలి : మండలంలోని పెద్దశాన ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మండలస్థాయి గ్రిగ్స్ పోటీలో ప్రతిభకనబర్చిన క్రీడాకారులకు ప్రధానోపాధ్యాయులు పి.జగదీష్, ఎస్.పట్టాభి, ఎస్.శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, జయసుధ, భారతిలు అభినందించారు.

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

యంత్ర వినియోగంపై అవగాహన

రణస్థలం: డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మండలంలోని నెలివాడలో రైతు పాండ్రంకి సింహాచలం వ్యవసాయ క్షేత్రంలో యంత్ర వినియోగంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ ఆర్.హరిబాబు మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల కృషి ఫలితంగా దున్నకుండా మొక్కజొన్న సాగు పద్ధతి రైతులకు ఊరట నిచ్చిందన్నారు. దీనివల్ల రైతులకు తక్కువ సమయం, పెట్టుబడితో అధిక ఆదాయం వస్తుందన్నారు. ఈ యంత్రంతో గంట వ్యవధిలో ఎకరాలో 5 వరుసల్లో ఒకేసారి విత్తనాలు నాటవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయ కర్తలు పి.తవిటినాయుడు, నరసింహమూర్తి, దేవుడుబాబు, వెంకట రమణ, రావాడ కృష్ణ పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తా

పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

ప్రజాశక్తి - పలాస

వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు హామీనిచ్చారు. కాశీబుగ్గ న్యూ కాలనీ, పోలీసు స్టేషన్ వీధి తదితర ప్రాంతాల్లో గురువారం మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. త్వరలో పారిశుధ్య విభాగంలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని, పారిశుధ్య సిబ్బంది కచ్చితంగా పని గంటలు పాటించాలని సూచించారు. అనంతరం వారు 13 న్యూ కాలని, 21 వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించి అధికారాలకు తగిన సూచనలు చేశారు. ఆయన తోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, పలాస ప్రభుత్వాస్పత్రి చైర్మన్ డబ్బిరు భవానీశంకర్ పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు వేగవంతం

పనులను పరిశీలిస్తున్న ఎంఇఒ రామారావు

ప్రజాశక్తి - ఆమదాలవలస

ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే ఉద్దేశంతో మంజూరు చేసిన పాఠశాలల్లో నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని ఎంఇఒ దుప్పల రామారావు సూచించారు. మండలంలోని జగ్గుశాస్త్రులపేట వద్ద ఉన్న కెజిబివిలో చేపడుతున్న నాడు-నేడు పనులను గురువారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతను చక్కగా పరిశీలించాలని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. పేరెంట్స్ కమిటీలను భాగస్వాములు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. మండల విద్య, సంక్షేమ అధికారి పైడి కూర్మారావు మాట్లాడుతూ తల్లిదండ్రుల కమిటీలకు అవగాహన కల్పించి కమిటీ చైర్మన్, వర్క్ ఏజెన్సీలు పనులు నాణ్యవంతంగా ఉండేటట్లు చూడాలన్నారు. నాడు-నేడు ఎఇ రామారావు పనులకు సంబంధించిన ప్లాన్, విధి విధనాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ మొదలవలస ఉష, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సనపల శ్రీనివాస్, పొడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పనితీరు మార్చుకోవాలి

ప్రజాశక్తి - పోలాకి

మీరు పనితీరు మార్చుకోవాలి, లేకపోతే మీ వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని గృహ నిర్మాణశాఖ ఎఇ గురునాథ్‌పై ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, వైసిపి మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ నిర్మాణాలపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరజాం సర్పంచ్ కణితి సత్తిబాబు తమ గ్రామంలో 2019 నుంచి 16 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు బిల్లులు చెల్లించలేదని, ఆన్‌లైన్ చేసినా ఎఇ తన లాగిన్‌లో రిజెక్టు చేశారని, ఇది కేవలం ఎఇ నిర్లక్ష్యమేని వాపోయారు. వీటిపై స్పందించి వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఎఇ స్పందించి వారం రోజుల్లో బిల్లులు చెల్లిస్తామని బదులిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కృష్ణారావు

పుస్తక పఠనం అలవరుచుకోవాలి

కోటబొమ్మాళి: పస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, తద్వారా విజ్ఞానాన్ని పొందాలని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావులు అన్నారు. విశాలాంధ్ర బుక్ హౌస్ సంచార గ్రంథాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో సెల్‌ఫోన్లు, టివిలకు అలవాటు పడి కాలాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, పుస్తకాలు విజ్ఞాన భాండాగారం, పుస్తకాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. దీని ద్వారా మానసిక వికాసం చెందుతారన్నారు. కార్యక్రమంలో సరియాపల్లి సర్పంచ్ పిట్ట భారతి శ్రీనివాస్, విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ మహమ్మద్ నజీర్‌ఖాన్, ప్రతినిధి ఎన్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

బుక్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

30 మందికి వైద్య పరీక్షలు

బూర్జ : మండలంలోని కొల్లివల కూడలి వద్ద రాగోలు జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యాన గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సునీల్ కుమార్ 30 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అత్యవసర వైద్యం కోసం జెమ్స్‌కు రిఫర్ చేశారు. కార్యక్రమంలో స్వామి ఆస్పత్రి వైద్యులు నాయుడు, పి.రాజేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ ఎల్.శ్రీధర్, ఏరియా మేనేజర్, కో-ఆర్డినేటర్ ధనుంజయ్, పిఆర్ఒ రాంబాబు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

టాలెంట్ టెస్టులో షణ్ముఖవికాస్ ప్రతిభ

ఆమదాలవలస : బాలి వెంకటరమణ మెమోరియల్ ట్రస్టు రణస్థలంలో నిర్వహించిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి పేడాడ షణ్ముఖవికాస్ ప్రథమ స్థానం సాధించారు. ఈయనకు రూ.5 వేలు నగదు బహుమతి, షీల్డ్, ప్రశంసాపత్రాన్ని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.రవి సుధాకర్, ఎంఇఒ దుప్పల రామారావు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

రక్తదానం చేస్తున్న యువకులు

52 మంది రక్తదానం

ప్రజాశక్తి - కవిటి

మనం చేసే రక్త దానం మరొకరికి ప్రాణదానం చేసిన వాళ్లమవుతామని డాక్టర్లు పి.రమేష్, టి.వెంకటేష్ అన్నారు. మండలంలోని పాతవరకలో జైదుర్గాభవాని హార్డ్ వేర్ సిమెంట్ షాప్ ఆధ్వర్యాన జెమ్స్ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజూ కొన్ని వందల మంది రక్తం కోసం అత్యవసర పరిస్థితుల్లో ఎదురుచూస్తుంటారని, యువత రక్తదాన శిబిరాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మీరిచ్చే ప్రతి రక్తపు చుక్క విలువైనదని, అది కొన్ని వందల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని సర్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్ పురియా అన్నారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 52 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రక్షణ ఫౌండేషన్, జిబిఎస్ ఎల్, ఎసిజిఎఫ్, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న విశాలాక్షి

కత్తెర పురుగు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రణస్థలం

మొక్కజొన్న రైతులు జీవ నియంత్రణ ద్వారా కత్తెర పురుగు నివారించవచ్చునని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జీవ నియంత్రణ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.విశాలాక్షి అన్నారు. మండలంలోని వెంకటరావుపేట, దేరసాం, పాతర్లపల్లి గ్రామాల్లో మొక్కజొన్న పంటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో ఎనిమిది రోజుల నుంచే కత్తెర పురుగు ఆశించడంతో ఆకులపై రంధ్రాలు చేసి చిత్తుచిత్తుగా చేస్తుందని అన్నారు. దీని నివారణకు ట్రైకో గ్రామ బదనికల గుడ్లను పొలంలో అక్కడక్కడ విడిచిపెట్టాలన్నారు. పురుగు ఉధతిని బట్టి మెటారీజియం అనే జీవ నియంత్రణ శిలీంధ్ర మందును లీటరు నీటికి ఐదు గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. దేరసాంలో మొక్కజొన్నలో కత్తెర పురుగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్తలు పి.తవిటినాయుడు, పి.రమణ పాల్గొన్నారు.